ప్రతిఒక్కరూ సేవాగుణాన్ని అల వర్చుకోవాలి

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

భగవద్గీతనుఆ విష్కరిస్తున్న గద్వాలఎమ్మెల్యేబండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, జనవరి 22 : ప్రతిఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలో హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన భగవద్గీత పంపిణీతోపాటు చారిటబుల్ ట్రస్ట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతం విద్య, వైద్యపరంగా మరింత అభివృద్ధి చెందాలంటే స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరం అన్నారు. నియోజకవర్గంలో బడిబయట పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత స్వచ్ఛందసంస్థలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రత్నసింహారెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి, సాయిశ్యాంరెడ్డి, వైద్యులు జగదీశ్వర్ రెడ్డి, దివ్య, గెజిటెడ్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి,మమతతది తరులు పాల్గొన్నారు.

అందరివాడు' శ్రీరాముడు'

● దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

సీతారాములవిగ్రహాలకుపూ జలు చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిద ంపతులు

మదనాపురం, జనవరి 22 : అయోధ్య రాముడు అందరివాడని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం అయోధ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ పాణ ప్రతిష్ఠ సందర్భంగా మండల కేంద్రంలోని అంజన్న ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కీర్తిశేషులు వడ్డె చంద్రకాంతన్న కుటుంబీకులు భక్తులకు అన్నదానం చేశారు. కరసేవకులు చంద్రారెడ్డి, కీర్తి శేషులు వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ తరపున సన్మానించారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేయడంతో మహోజ్వల ఘట్టాన్ని ప్రజలు వీక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ జ్ఞానేశ్వర్, ప్రధాన అర్చకుడు గోపిస్వామి, ఎంపీపీ పద్మావతి వెంకట్‌నారాయణ,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి : ఎస్పీ

గద్వాల అర్బన్, జనవరి 22: సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ రితిరాజ్ ఆదేశించారు. పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజవాణిలో ఎస్పీ దరఖాస్తులు స్వీకరించారు.

పోలీస్ ప్రజావాణికి 4 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, జనవరి 22 : జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 4 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ రక్షితామూర్తి తెలిపారు. ఫిర్యాదుదారులతో ఆమె స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భార్యాభర్తల ఫిర్యాదులు 2, భూతగాదాల ఫిర్యాదులు 2 అందినట్లు ఆమె చెప్పారు.

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

గద్వాల అర్బన్, జనవరి 22 : జిల్లాలో కొంత కాలంగా వివిధ శాఖలలో పెండింగ్‌లో ఉన్న ప్రజవాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 350 వరకు పెండింగ్ దరఖాస్తులు ఉన్నాయని, వాటిని ఆన్‌లైన్‌లోనే శాఖల వారీగా పూర్తి చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, జెడ్పీ సీఈవో కాంతమ్మ, డీఆర్డీవో ఉమాదేవి, ఎస్‌డీసీసు బ్రహ్మణ్యం, అధికారులు ఉన్నారు.

స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు

కేటీదొడ్డి, జనవరి 22 : ఆలయ గర్భగుడి విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరుగగా ఒకరిపై ఒకరు ఠాణాలో ఫిర్యాదు చేసుకున్న ఘటన మండలంలో సోమవారం చోటు చేసుకున్నది. మండలంలోని పాతపాలెంలో ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన విశ్వనాథుడు గర్భగుడిలోకి ప్రవేశించడంతో అదే గ్రామానికి చెందిన జనార్దన్ ఎందుకు వెళ్లావంటూ ప్రశ్నించాడు. ఇతరులు గర్భగుడిలోకి వెళ్లకూడదని గ్రామంలో తీర్మానం చేసిన సంగతి తెలియదా అని ప్రశ్నించాడు. దీంతో ఇద్దరి మధ్య మాటమాట పెరిగి ఘర్షించుకొని దాడి చేసుకున్నారు. ఇద్దరు ఒకరిపై ఒకరు స్టేషన్‌లో ఫిర్యాదుచే సుకోగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

సివిల్ సప్లై అధికారిపై బదిలీ వేటు

వనపర్తి, జనవరి 22 : వనపర్తి జిల్లా సివిల్ సప్లై అధికారిగా పనిచేస్తున్న కొండల్‌రావుపై కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవార్ బదిలీ వేటు వేశారు. కొంత కాలంగా జిల్లాలో రైస్ మిల్లర్లు చేస్తున్న పీడీఎఫ్ బియ్యం, సీఎంఆర్ బియ్యంపై వస్తున్న కథనాలు, అవకతవకలపై సోమవారం కలెక్టర్ సివిల్ సప్లై అధికారి కొండల్‌రావుపై బదిలీ వేటు వేసినట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే జిల్లాలోని రైస్‌మిల్లుల యాజమానుల పనితీరు, అధికారుల పనితీరు మారని పక్షంలోమ రికొందరి పై చర్యలు తీసుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

వైభవంగా ప్రభోత్సవం

ఇటిక్యాల, జనవరి 22: పెద్దదిన్నెంలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారి ప్రభోత్సవం వైభవంగా నిర్వహించారు. కనులపండువగా నిర్వించిన వేడుకలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకొన్నారు. స్వామివారికి నైవేద్యాలను సమర్పించారు.

టీబీ నివారణపై అవగాహన

గోపాల్‌పేట, జనవరి 22 : మండలకేంద్రంతో పాటు, జయన్నతిరుమలాపురంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాలమేరకు జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక బృందం కళాకారులతో సోమవారం టీబీ వ్యాధి నివారణ, ఆడపిల్లల సంరక్షణ వంటి అంశాలపై కళాకారులు ఆటాపాటల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణకుమారి కళాకారులు సువర్ణ, శివలింగం,శ్రీని వాసులు, నర్సింహ, కృష్ణయ్య, రాజు, రాధ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

అంతా రామమయం

● ఊరూరా శ్రీరాముడి శోభాయాత్రలు ● భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
● డిజిటల్ స్క్రీన్‌లో ప్రాణప్రతిష్ఠ ప్రదర్శన

ఆత్మకూరు, జనవరి 22 : అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. పలు గ్రామాల్లో శ్రీరాముడి శోభాయాత్రలు, ఆలయాల్లో పూజలు, ముంగిళ్లలో రంగవల్లులు వేశారు. ఎక్కడ చూసినా రామమయంగా మారింది. ఆత్మకూరులో హిందూ బంధువుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున బైక్‌ర్యాలీ, డీజే భక్తి పాటలకు యువకుల నృత్యాలు, మహిళల కోలాటాల ప్రదర్శన చేశారు. చిన్నారుల వేషధారణలు అలరించాయి. బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో భారీ డిజిటల్ స్క్రీన్‌పై రామమందిరం మహోత్సవ వేడుకను ప్రజలందరూ వీక్షించారు. ఆత్మకూర్ వైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి సతీమణి పద్మజారెడ్డి శోభాయాత్రలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.
– నమస్తే నెట్‌వర్క్, జనవరి 22

గద్వాలలో స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు

శేషంపల్లిలో స్వామివారి పూజలో పాల్గొన్న మహిళలు

అయిజలో శ్రీరాముడి విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

అలంపూర్‌లో ఇంటి ఎదుట వేసిన జైశ్రీరామ్ ముగ్గు

ఆత్మకూర్‌లోబైక్ ర్యాలీని ర్వహిస్తున్న హిందువులు

గట్టులో ఉత్సవ విగ్రహాలనుఊ రేగిస్తున్న గ్రామస్తులు

గట్టులో శోభాయాత్ర నిర్వహిస్తున్న గీతం స్కూల్ విద్యార్థులు

కేటీదొడ్డి: శ్రీరాముడికి పూజలు చేస్తున్న భక్తులు

తూంకుంటలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

కొత్తకోటలో శోభాయాత్ర నిర్వహిస్తున్న ప్రజలు

ఏదుల ఎర్రగట్టు ఆంజేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పెబ్బేరులో పూజలకు హాజరైనభ క్తులు

రాజోళిలో రాములోరి శోభాయాత్రలో పాలొన్న భక్తులు



సంకాపురంలో బాలరాముడు చిత్రపటం వద్ద పూజలు

వడ్డేపల్లిలో సీతారామ లక్ష్మణ, ఆంజనేయుస్వామి వేషధారణలతో చిన్నారులు



చిన్నంబావి: పెద్దమారుర్‌లో రామ లక్ష్మణుల వేషధారణలో చిన్నారులు

గణతంత్రవే డుకలుఅద రాలె

● వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, జనవరి 22 : గణతంత్ర దినోత్సవ వేడుకలు అదిరిపోవాలె.. ఇందు కోసం ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం వనపర్తి కలెక్టరేట్‌లో గణతంత్ర వేడుకల నిర్వహణపై అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతిరావుతోపాటు అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 26 వేడుకలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నామన్నారు. ఉదయాన్నే ప్రభాతభేరి జరగాలని, అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో విద్యార్థులు పరేడ్ గ్రౌండ్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ముఖ్యమైన కూడళ్లు మూడ్రోజుల పాటు విద్యుద్దీపాలతో అలంకరించాలని సూచించారు.

మాట్లాడుతున్నవన పర్తికలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

25న జాతీయ ఓటరు దినోత్సవం

25 తేదీన జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని అధికారులు, సిబ్బంది కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫోరం పనిచేయాలని సూచించారు.

ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించాలి

ఐదు గ్యారెంటీలతోపాటు ప్రజలు ఇచ్చిన ఇతర దరఖాస్తులను అధికారులు, తాసీల్దార్లు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదుదారుడికి ఒక కాపీ పంపిస్తూ మరో కాపీని తనకు నివేదించాలని సూచించారు. సోమవారం ప్రజావాణికి 22 దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు.

ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు

● జోగులాంబ గద్వాలక లెక్టర్ సంతోష్

ప్రజావాణిద రఖాస్తుస్వీకరిస్తున్నకలె క్టర్, హాజరైనఅధి కారులు

గద్వాల, జనవరి 22 : ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. సోమవారం గద్వాల కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణికి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణికి 28 దరఖాస్తులు వచ్చాయని, అందులో భూ సమస్యలపై 12, ఆసరా పింఛన్‌కు 13, ఇతర సమస్యలపై మూడు దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తులను హెచ్ సెక్షన్‌లో ఇచ్చి రసీదు తీసుకెళ్లాలని బాధితులకు కలెక్టర్ సూచించారు. అనంతరం ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవంపై అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. వేడుకలకు శాఖల వారీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వ చౌహాన్, ఆర్డీవో చంద్రకళ పాల్గొన్నారు.

ఆడపిల్లలను చదివించాలి : కలెక్టర్

ఆడపిల్లలను చదివించడం, రక్షించడంతోనే వారు సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని కలెక్టర్ సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో 24 నుంచి నిర్వహించనున్న జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికల సంరక్షణ పోస్టర్లను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలైన విద్య, పోషకాహారలోపం, బాల్యవివాహాలు ఉన్నాయన్నారు. వీరికి రక్షణ హక్కులు, చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. 'ఆడపిల్లలను చదివిద్దాం–రక్షిద్దాం'.. '18 ఏండ్లు నిండిన తర్వాత వివాహం చేద్దాం' .. 'మన పంతు సాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం' అని కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వచౌహాన్, అధికారులు ముసాయిదాబేగం, డాక్టర్ శశికళ పాల్గొన్నారు.

వాలీబాల్‌లో గురుకుల విద్యార్థిని ప్రతిభ

గట్టు, జనవరి 22 : ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు జరిగిన ఇంటర్ సొసైటీ స్పోర్ట్స్ లీగ్ వాలీబాల్ అండర్–17 పోటీల్లో కరీంనగర్ చింతకుంట టీం విజేతగా నిలిచింది. ఈ టీంలో ఉన్న గట్టు గురుకుల విద్యార్థిని మధుప్రియ గోల్డ్‌మెడల్ సాధించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సీహెచ్ వాణి విద్యార్థినిని అభినందించారు.

జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్

వనపర్తి టౌన్, జనవరి 22: జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌ను సోమవారం నిర్వహించారు. గణిత ఫోరం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించగా తెలుగు విభాగంలో అజ్జకొల్లు ఉన్నత పాఠశాలకు చెందిన కె.నిఖిల్ మొదటి బహుమతి, కొత్తకోట కేజీబీవీకి చెందిన సింధు ద్వితీయ బహుమతి, అజ్జకొల్లు పాఠశాలకు చెందిన భవాని, అమరచింత పాఠశాలకు చెందిన ఎ.లావణ్య తృతీయ బహుమతి , కన్సోలేషన్ బహుమతిని పాన్‌గల్ పాఠశాలకు చెందిన శ్రీకాంత్, పెద్దమారు పాఠశాలకు చెందిన అనూష గెలుపొందారు. అలాగే ఆంగ్ల మాధ్యమంలో ఆత్మకూరు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన భవ్యశ్రీ, వీపనగండ్ల ఉన్నత పాఠశాలకు చెందిన చిరంజీవి, అమరచింత ఉన్నత పాఠశాలకు చెందిన తస్లీమా బేగంకు తృతీయ బహుమతితో పాటు కన్సోలేషన్ బహుమతిని వనపర్తి బాలికల పాఠశాలకు చెందిన శివసాత్విక, మదనాపురం పాఠశాలకు చెందిన కె.జశ్వంత్ గెలుపొందారు. అదేవిధంగా మొత్తం ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన కొత్తకోట పాఠశాలకు భాస్కర్, పెబ్బేరు పాఠశాలకు చెందిన యశ్వసిని , కొత్తకోట మోడల్ స్కూల్‌కు చెందిన నందినితోపాటు శంకర్, శ్రీకాంత్, లక్ష్మణ్‌లకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎం తారాబాయి, కృష్ణ ఉన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

పెబ్బేరు, జనవరి 22 : పట్టణంలోని జెడ్పీబీహెచ్ఎస్‌ను సోమవారం డీఈవో గోవిందరాజులు తనిఖీ చేశారు. పదో తరగతి యాక్షన్ ప్లాన్, ఉన్నతి నిర్వహణ, సీ–గ్రేడ్ విద్యార్థులపై తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యారులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఎంఈవో జయరాములు, కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్ధన్‌రావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మార్మోగిన శివ నామస్మరణ

అయిజ, జనవరి 22: మండలంలోని పులికల్‌లో వేదపండితుల మంత్రోచ్చారణలు, భక్తుల శివ నామస్మరణలు, భాజాభజంత్రీలు, మేళ తాళాల నడుమ భీరలింగేశ్వరాలయంలో సోమవారం భీరలింగేశ్వరుడు, పార్వతీదేవి, నంది, గణపతి, కనకదాసుల విగ్రహాలతోపాటు ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ప్రత్యేక క్రేన్ సహాయంతో శిలతో తయారు చేసిన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని రెండు రోజులుగా ఆలయ ప్రాంగణంలో వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠాపనతో గ్రామం భక్తితో పులకించిపోయింది. మహోత్సవాలకు భక్తులు అశేషసంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు.

విద్యుదాఘాతంతో ఇద్దరు మహిళ లు మృతి

కేటీదొడ్డి, జనవరి 22 : విద్యుదాఘాతంతో వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మహిళలు మృతిచెందిన ఘటన మండలంలోని నందిన్నె, పాతపాలెం గ్రామాల్లో చోటు చేసుకున్నది. స్థానికులు కథనం పాతపాలెం గ్రామానికి చెందిన దౌలత్‌బీ (55) వేడి నీళ్ల కోసం బకెట్‌లో నీటిని ఉంచి హీటర్ పెట్టింది. నీళ్లు వేడి అయ్యాయో లేదో అని హీటర్ ఉన్న బకెట్‌లో చేయి పెట్టడంతో కరెంట్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్తతో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నట్లు తెలిపారు.

నందిన్నెలో విద్యుత్ వైర్లు తగిలి..

మండలంలోని నందిన్నె గ్రామంలో కుర్వ భూలక్ష్మి (35) తమ ఇంటి ఎదుట బట్టలు ఆరబెటుతుండగా పక్కనే ఉన్న విద్యుత్ వైర్లు ప్రమాదవశాత్తు తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వెద్యులు నిర్ధారించారు. మృతిరాలికి భర్తతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు.